క్లుప్తంగా

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

ఖానాపూర్: అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని విద్యానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడారు. అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలు పరిష్కరించే వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ మునీంద్ర, హెల్పర్ వెంకటమ్మ టీఎన్జీవో యూనియన్ నుంచి సీఐటీయూలో చేరారు. వారి వెంట పలువురు ఉన్నారు.

నమూనా ఎన్నికలు

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ గ్రామ విజేత్ హైస్కూల్‌లో గురువారం విద్యార్థులకు నమూనా ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుగురు విద్యార్థులను లీడర్లుగా గుర్తించి ఆరు రంగాలుగా ఎన్నుకున్నారు. చీఫ్ ఎన్నికల కమిషనర్‌గా పాఠశాల డైరెక్టర్ మదిరె శ్రీనివాస్, స్కూల్ నాలెడ్జ్ లీడర్ శ్రీతులసి, స్వచ్ఛభారత్ లీడర్ హర్ష, కమ్యూనికేషన్ లీడర్‌గా విహారి, స్పోర్ట్స్ లీడర్‌గా నేహల్, ఇన్నోవేషన్ లీడర్‌గా సేజల్ అనే విద్యార్థులు వ్యవహరించారు. సాధారణ ఎన్నికల తరహాలోనే ఓటరు లిస్ట్ ప్రకటించి, నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, ఎన్నికల ప్రచారం, బ్యాలెట్ బాక్సుల్లో రహస్య ఓటింగ్, గెలుపోటములపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

బాబా ఆలయంలో పూజలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కుంటాల: మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. బాబాకు మంగళస్నానం, అభిషేకం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

బాధిత కుటుంబానికి సంఘం సభ్యుల అండ



ఆర్థికసాయం అందిస్తున్న సభ్యులు

నిర్మల్‌టౌన్: పట్టణంలోని మున్నూరుకాపు యువజన సంఘం సభ్యుడు కుంటాల శ్రీధర్ ఇటీవల మృతి చెందగా.. బాధిత కుటుంబాన్ని గురువారం సంఘం సభ్యులు పరామర్శించారు. అనంతరం వారికి సంఘం తరపున రూ.50వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు గంట రాకేశ్, ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వోడ్నం నరేందర్, అనిల్, చిరంజీవి, ఇప్ప శేఖర్, జాప సందీప్, పూదరి శివ, కౌన్సిలర్లు ఎస్పీ రాజు, కొండ శ్రీధర్, ఆకుల రామకృష్ణ, గుర్రపు సత్యనారాయణ, అంగ జగదీశ్, మహేశ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

కడెం: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు మండలంలోని పాండ్వపూర్‌లో గురువారం ప్రచారం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు తుమ్మల మల్లేశ్ ఆధ్వర్యంలో గడప గడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భూషణం, ప్రతాప్, రాజన్న తదితరులు ఉన్నారు.

పొదలు తొలగించండి



లోకేశ్వరం: మండలంలోని పంచగుడి నుంచి నిజామాబాద్ వెళ్లే మార్గంలో పాత పంచగుడి గ్రామ శివారులో రోడ్డుపైకి చెట్లకొమ్మలు వచ్చాయి. దీంతో వాహనదారులకు వచ్చివెళ్లేటప్పుడు తగులుతున్నాయి. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పాఠశాలల్లో పూల పండుగ



నిర్మల్‌ఖిల్లా: నాయుడువాడ ప్రభుత్వ పాఠశాలలో



లక్ష్మణచాందలో కోలాటం ఆడుతూ..



ఖానాపూర్ ఏసీఈ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో..



బాసరలోని ఓ పాఠశాల వద్ద వేడుకలో పాల్గొన్న విద్యార్థులు



సోన్: న్యూవెల్మల్ బొప్పారం పాఠశాలలో..



కుభీర్: గొడ్సర ప్రాథమికోన్నత పాఠశాలలో..



లోకేశ్వరం : బామ్ని(కే) పాఠశాలలో



నిర్మల్‌లోని వాసవి ప్రైమరీ స్కూల్‌లో..



తానూరు: ఎల్విలో బతుకమ్మలతో విద్యార్థులు

నిర్మల్‌ఖిల్లా/సారంగపూర్/నర్సాపూర్(జి)/లక్ష్మణచాంద/ఖానాపూర్/భైంసాటౌన్/భైంసా/లోకేశ్వరం/తానూరు/కుంటాల/మామడ/భైంసారూరల్/నిర్మల్‌రూరల్/దిలావర్‌పూర్/కుభీర్/దస్తురాబాద్/సోన్: జిల్లావ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. దసరా సెలవులకు ముందు చివరి పని దినం కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా ఆడిపాడారు. ఈ సందర్భంగా పండుగ విశిష్టతను సిబ్బంది వివరించారు. సారంగపూర్‌లోని వివేకానంద ప్రభుత్వ పాఠశాల, జామ్‌లోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులం, కస్తూరిబాలో నర్సాపూర్(జి)లోని శ్రీ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. లక్ష్మణచాంద మండలంలోని పార్‌పెల్లి, లక్ష్మణచాంద, పీచర, వడ్యాల్, బాబాపూర్, చామన్‌పెల్లి, మల్లాపూర్ గ్రామాల్లో ఖానాపూర్‌లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలతోపాటు ఏసీఈ ఇంగ్లిష్ మీడియం స్కూల్, ఏఆర్ఎస్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భైంసా పట్టణంలోని నర్సింహానగర్ వాసవి హైస్కూల్, కిసాన్‌గల్లిలోని శ్రీ సరస్వతి శిశుమందిర్, శ్రీగౌతమి హైస్కూల్ పాఠశాలల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు కోలాటం ఆడుతూ, సంబరాల్లో పాల్గొన్నారు. బాసరతోపాటు లోకేశ్వరం మండలంలోని బామ్నికే, హథ్గాం, పంచగుడి -ధర్మోర ఉన్నత పాఠశాలల్లో సంబురాలు నిర్వహించారు.

జిల్లాకేంద్రంలోని వాసవి ప్రైమరీ పాఠశాల, జుమ్మెరత్‌పేట్ హైస్కూల్, విజయ హైస్కూల్, కేజీబీవీ పాఠశాలల్లో సంబరాలు నిర్వహించారు.

కుంటాల మండలంలోని పెంచికల్‌పాడ్, కల్లూర్ వాసవి, కుంటాల సృజన విద్యానిలయం, శాంతినికేతన్, ఆదర్శ పాఠశాలలతోపాటు తానూరు మండలం ఎల్వి పాఠశాల, భైంసా మండలం మిర్జాపూర్, కుంసర ప్రభుత్వ పాఠశాలలతోపాటు దిలావర్‌పూర్ కస్తూరిబాతోపాటు సిర్గాపూర్‌లోని ఫ్లేర్ ఉన్నత పాఠశాలలో మామడ మండలం పొన్కల్ శ్రీసాయి మోడల్ స్కూల్‌లో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు.

సోన్ మండలంలోని న్యూవెల్మల్‌బొప్పారం ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఏఎస్‌డబ్ల్యూఓ లత, యూబీఐశాఖ మేనేజర్ మౌనిక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

దస్తురాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, కస్తూరిబా, కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు.



బతుకమ్మలతో కుంటాల ఆదర్శ విద్యార్థులు



మామడ: పొన్కల్‌లో బతుకమ్మలతో చిన్నారులు



జిల్లా కేంద్రంలోని విజయ హైస్కూల్‌లో..



భైంసాటౌన్: వాసవి హైస్కూల్‌లో..

మంజులమ్మ మృతిపై సంతాపం

నిర్మల్‌టౌన్: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాతృమూర్తి మంజులమ్మ మరణం పట్ల మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం సంతాపం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రశాంత్‌రెడ్డికి, వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి

సారంగపూర్: మండలంలోని వంజర్ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు కొరిపెల్లి రాజు తండ్రి గురువారం మృతి చెందారు. ఆయన అంత్యక్రియల్లో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు. వారి వెంట ఎంపీపీ మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మాధవరావు, శ్రీనివాస్‌రెడ్డి, ఆయిటి చందు, నల్ల వెంకట్రామిరెడ్డి, రాజ్‌మహ్మద్ తదితరులు ఉన్నారు.

బీమా కవరింగ్ లెటర్ అందజేత

కడెం: మండల కేంద్రానికి చెందిన ఫరీద్ అహ్మద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం ఎల్ఐసీ నిర్మల్ బ్రాంచి మేనేజర్ లక్ష్మీనరసింహారావు ఫరీద్ సోదరుడు కలీంకు రూ.4,75,000ల చెక్కు కవరింగ్ లెటర్‌ను అందజేశారు. కార్యక్రమంలో వికాసాధికారి శ్రీనివాస్, అడ్వైజర్ బుగ్గారం లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

అభిషేకం కోసం గోదావరి జలాలు

సారంగపూర్: మండలంలోని దుర్గానగర్, జామ్ గ్రామాలకు చెందిన 20మంది దుర్గామాత భక్తులు గురువారం సోన్ మండలంలోని గోదావరి నదికి తరలివెళ్లారు. ఈసందర్భంగా ఈశ్వర్ మహరాజ్ మాట్లాడుతూ 25 కిలోమీటర్ల పాదయాత్రగా వెళ్లి గోదావరి జలాలను తెచ్చి అమ్మవారికి అభిషేకం చేస్తామని పేర్కొన్నారు. అభిషేకంలో పాల్గొనే భక్తులు ఆలయం వద్దకు తరలిరావాలని సూచించారు.

తరగతులను తరలించొద్దని నిరసన



చించాలలో రోడ్డుపై బైఠాయించిన గ్రామస్తులు

భైంసా: ముధోల్ మండలంలోని చించాల ఉన్నత పాఠశాలలోని 6,7, 8 తరగతులను సమీపంలోని ఎడ్‌బిడ్ పాఠశాలకు తరలించొద్దని గ్రామస్తులు నిరసన తెలిపారు. గురువారం గ్రామంలో గ్రామస్తులు, విద్యార్థులు ప్రధాన రోడ్డుపై బైఠాయించారు. ఈసందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ శంకర్ మాట్లాడుతూ చించాల పాఠశాలలో 6,7,8 తరగతుల్లో విద్యార్థులున్నా.. డీఈవో ఇక్కడి పిల్లలను పక్కనున్న ఎడ్‌బిడ్ పాఠశాలకు పంపడం విడ్డూరంగా ఉందన్నారు. మూడు రోజుల కిందటే చించాల పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడితోపాటు రూ. ఆరు లక్షల విలువైన సాంకేతిక పరికరాలు వచ్చాయన్నారు. 9, 10 తరగతుల్లో విద్యార్థులు లేరనే సాకుతో 6,7,8 తరగతుల విద్యార్థులను ఎడ్‌బిడ్ పాఠశాలకు పంపడం సరికాదని పేర్కొన్నారు. ఈ విషయమై డీఈవోను ఫోన్‌లో సంప్రదిస్తే అందుబాటులో రాలేదని.. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు



బావాపూర్(ఆర్)లో మాట్లాడుతున్న వెడ్మ బొజ్జు

ఖానాపూర్: కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం మండలంలోని బావాపూర్(ఆర్), బావాపూర్‌తండా, సింగాపూర్ గ్రామాల్లో పర్యటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఇంటింటికీ తాగునీరు అందించే మిషన్ భగీరథ పథకం కేసీఆర్ కుటుంబం ధనదాహం తీర్చే కమీషన్ల దందాగా మారిందన్నారు. అంతకుముందు సింగాపూర్ పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దయానంద్, నిమ్మల రమేశ్, యూసుఫ్‌ఖాన్, గంగ నర్సయ్య, మజీద్, జంగిలి శంకర్, జహీర్ హైమద్, గుగ్లావత్ రాజేందర్, తోట సత్యం, మాసుల లక్ష్మీరాజం, సజ్జు, షౌకత్‌ఖాన్, జహీర్, అడ్వాల శంకర్, ముషీర్, మీర్జాబాయ్, షేక్ హైదర్ తదితరులు ఉన్నారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన

ఖానాపూర్: మండలంలోని సత్తనపల్లి రైతువేదికలో డ్రీమ్ సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. స్ప్రింక్లర్ల, డ్రిప్ ఇరిగేషన్ పద్ధతుల ద్వారా పంటలకు నీటిని అందిస్తే నీరు వృథా కాకుండా ఉంటుందని పేర్కొన్నారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఏఈవో రాకేశ్, నిర్వాహకులు శ్రీనివాస్, కృష్ణ తదితరులు ఉన్నారు.

విస్తృతంగా పోలీసుల తనిఖీలు



భైంసాటౌన్: తనిఖీ చేస్తున్న పోలీసులు



సారంగపూర్: తనిఖీల్లో రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి

భైంసాటౌన్: ఎన్నికలకోడ్ నేపథ్యంలో పోలీసులు నగదు, మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు. గురువారం పట్టణంలో పోలీసులు బృందాలుగా విడిపోయి ప్రధాన ప్రాంతాలు, కూడళ్లు, రహదారులపై వాహనాలను తనిఖీ చేశారు. అంతేకాక పట్టణంలోని పలు బెల్టుషాపుల్లో పోలీసులు సోదాలు జరిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ ఎల్.శ్రీను హెచ్చరించారు.

చించోలి(బి) ఎక్స్‌రోడ్డు వద్ద..

సారంగపూర్: మండలంలోని చించోలి(బి) ఎక్స్‌రోడ్డు వద్ద పురాతన జాతీయ రహదారి44పై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపడుతున్నారు. గురువారం రూరల్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి చెక్‌పోస్టు వద్ద ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డితో కలిసి తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ అన్ని వాహనాలను తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు.

మంజులాపూర్ శివారులో..

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని మంజులాపూర్ శివారులో గురువారం రాత్రి రూరల్ ఎస్సై చంద్రమోహన్ వాహనాలను తనిఖీ చేశారు. ఎలక్షన్ కోడ్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

మామడ: మండల కేంద్రంలో జాతీయ రహదారిపై గురువారం ఎస్సై రాజు ఆధర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో రూ.యాభై వేలకంటే ఎక్కువగా నగదు ఉంటే సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

ఏళ్లుగా నిరుపయోగమే..

- ఉమ్మడి రాష్ట్రంలో పూర్తయిన గోదాంల నిర్మాణం
- ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోని వైనం
- ఇబ్బందులు పడుతున్న రైతులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



భోసిలో నిరుపయోగంగా వ్యవసాయ గోదాం



తాగి పడేసిన సీసాలు

బెల్‌తరోడాలో ప్రారంభానికి నోచుకోని గోదాం

తానూరు: అధికారుల అలసత్వం, పాలకుల నిర్లక్ష్యం కారణంగా తానూరు మండలంలో 13 ఏళ్ల కిందట నిర్మించిన వ్యవసాయ గోదాంలను ఇప్పటికీ ప్రారంభించలేదు. దీంతో అవి మందుబాబులకు అడ్డాగా మారాయి. రైతులు పండించిన పంటలను నిల్వ చేసుకునేందుకు ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మండలంలోని బెల్‌తరోడా, భోసి గ్రామాల్లో రెండు వ్యవసాయ గోదాంలను నిర్మించింది. భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఒక్కో గోదాం నిర్మాణానికి రూ.10 లక్షలు వెచ్చించారు. ప్రత్యేక రాష్ట్రంలోనూ వీటిని పట్టించుకోకపోవడంతో మూలన పడ్డాయి.

ఒక్కో గోదాంలో 350 క్వింటాళ్ల ధాన్యం నిల్వ..

13 ఏళ్ల కిందట అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మండలంలోని భోసి, బెల్‌తరోడా గ్రామాల్లో ఒక్కో గ్రామంలో రూ.10లక్షల చొప్పున రెండు గోదాంల నిర్మాణం చేపట్టారు. ఒక్కో గోదాంలో 350 క్వింటాళ్ల వరకు ధాన్యం నిల్వ చేసుకోవచ్చు. ప్రస్తుతం సోయా పంట కోతలు ప్రారంభం కాగా.. ఈసారైనా ఈ గోదాంల వద్ద కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే తమకు మేలు జరుగుతుందని రైతులు పేర్కొంటున్నారు.

గతంలో ఇబ్బందులే..

13 ఏళ్ల కిందట గోదాంల నిర్మాణంతో పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. సమీపంలో మార్కెట్‌యార్డు లేకపోవడంతో రైతులు తమ పంటలను భైంసా, భోకర్, ధర్మాబాద్, నాందేడ్ ప్రాంతాలకు తరలిస్తూ ఇబ్బందులు పడేవారు. దీంతో రైతులు ఉదయం ఇంటి నుంచి వెళితే రాత్రి వరకు వచ్చేవారు. దీంతో ప్రభుత్వమే రైతుల పంటలను స్థానికంగా కొనాలనే గోదాంల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.

మరోవైపు పంటలకు గిట్టుబాటు ధర లేనప్పుడు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాంలో నిల్వ చేసుకోవచ్చు ధర పెరిగాక విక్రయించుకోవచ్చు. ఇందుకు గానూ మార్కెట్ కమిటీ వారు రైతుల నుంచి తక్కువ అద్దె వసూలు చేస్తారు.

మందుబాబులకు అడ్డాగా గోదాంలు..

రూ.లక్షల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన గోదాంలను అధికారులు వినియోగంలోకి తీసుకురాకపోవడంతో మందుబాలుకు అడ్డాగా మారాయి. మరోవైపు ఏళ్లు గడుస్తున్నా ప్రారంభించకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయని ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి గోదాంలను వినియోగంలోకి తీసుకురావాలని వేడుకుంటున్నారు.

స్థానికంగానే కొనాలి



13 ఏళ్ల కిందట బెల్‌తరోడాలో నిర్మించిన గోదాం ఇప్పటికీ ప్రారంభించలేదు. దీంతో ఈ ప్రాంత రైతులు పట్టణాలకు తీసుకెళ్లి తమ పంటలను అమ్ముకుంటున్నారు. అధికారులు ఈ గోదాంలలో పంట కొనుగోళ్లు ఏర్పాటు చేసి రైతుల సమస్యలు పరిష్కరించాలి. – గణేశ్, రైతు బోరిగాం

ఉపయోగంలోకి తీసుకొస్తాం

బెల్‌తరోడా, భోసి గ్రామాల్లో నిర్మించిన గోదాంలు నిరుపయోగంగా ఉన్న మాట వాస్తవమే. అక్కడ వ్యాపారులు లేక గోదాంల వద్ద పంట కొనుగోళ్లు చేపట్టడం లేదు. ఉన్నతాధికారులతో మాట్లాడి గోదాంలకు మరమ్మతులు చేయిస్తాం. త్వరలో వాటిని వినియోగంలోకి తీసుకొస్తాం. –అడెల్లు, భైంసా మార్కెట్ కమిటీ కార్యదర్శి

ఆలయంలో అభిషేకం, అన్నదానం

తానూరు: మండలంలోని ఎల్వి గ్రామ మహాదేవుడి ఆలయంలో మాస శివరాత్రిని పురస్కరించుకుని గ్రామానికే చెందిన నాగనాథ్ అప్పా ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ముందుగా 108 మంది జంగం పూజారులు శివాలయంలో శివలింగానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాసభలకు తరలిన నాయకులు



ఖానాపూర్‌లో మాట్లాడుతున్న నాయకులు

ఖానాపూర్: మహబూబాబాద్‌లో జరిగే పీవైఎల్ రాష్ట్ర ఎనిమిదో మహాసభలకు మండల నాయకులు తరలివెళ్లారు. గురువారం వారు ఖానాపూర్‌లో మాట్లాడారు.ప్రస్తుత రాజకీయ, సామాజిక అంశాలతో పాటు యు వత సమస్యలపై మహాసభల్లో చర్చిస్తామని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు దేవ్ సురేందర్, జిల్లా సహాయ కార్యదర్శి పెందూర్ మోహన్, శంభు, నాగోరావు, రాము ఉన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలోని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాల నాయకులు బీజేపీలో చేరారు. దిలావర్‌పూర్ మండలం బన్సపల్లి గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘ నాయకులు ఆరే శ్రీనివాస్‌తోపాటు బద్దుల సాయన్న, బుక నర్సయ్య, బద్దుల సాయినాథ్, నూతికట్టు లస్మన్న, బద్దుల నరేష్, బద్దుల మల్కన్న, నర్సాపూర్ మండలం టెంబుర్నికి నిమ్మల మల్లారెడ్డి, నిమ్మల సురేశ్‌రెడ్డి, కీని సంతోష్‌రెడ్డి, మెంచు రాజన్న, భీమేశ్, రాజాగౌడ్, యాటకారీ గంగయ్య, గైని భూమన్న, గైని చిన్నయ్య, కంకెట లస్మన్న గురువారం బీజేపీలో చేరారు. ఈ మేరకు మహేశ్వర్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో తక్కల రమణారెడ్డి శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సారెడ్డి, సాదుల రవీందర్‌రెడ్డి, సర్పంచ్ పద్మవిక్రమ్, వీరేశ్, శైలేశ్వర్, కార్యకర్తలు పాల్గొన్నారు.